# చెయ్యికి ఓటేస్తే అంతా చీకటే

- ఆరు గ్యారెంటీలను నమ్మితే మిగిలేది అంధకారమే
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- అంతర్గాం మండలం కుందనపల్లిలో ప్రజాఆశీర్వాదయాత్ర


అంతర్గాం: గ్రామ యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

అంతర్గాం, నవంబర్ 14: చెయ్యి గుర్తుకు ఓటేస్తే అంతా చీకటేనని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ విమర్శించారు. 55 ఏండ్లు పాలించిన ఆ పార్టీ మన బతుకులను ఆగం చేసిందని మండిపడ్డారు. మంగళవారం అంతర్గాం మండలం కుందనపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. యువకులతో కలిసి బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుందనపల్లి ప్రజల బూడిద కష్టాలకు కారణం కాంగ్రెస్సే అని ఆరోపించారు. ఆ గ్రామాన్ని కార్పొరేషన్‌లో విలీనం చేస్తే అప్పటి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ దగ్గరకు వెళ్లి తిరిగి జీపీ ఏర్పాటు చేయించాలని విన్నవించినా పట్టించుకోలేదని విమర్శించారు. తాము ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్‌కు విన్నవించి కుందనపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయించానని గుర్తు చేశారు. గ్రామాన్ని తరలించి పునరావసం కల్పించాలని గ్రామస్తులతో కలిసి అయ్యప్ప స్వామి మాలలో కాళ్లకు చెప్పులు లేకుండా మండుటెండల్లో గ్రామం నుంచి పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం 30 కి.మీ పాదయాత్ర చేశానన్నారు. ఎన్టీపీసీ మెడలు వంచామని గుర్తు చేశారు. దొంగ మాటలు చెబుతూ నక్క వినయం ప్రదర్శిస్తూ కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారని రైతుబంధు ద్వారా ఎకరాకు రూ.16వేలు, తెల్ల కార్డు ఉన్న వారికి కేసీఆర్ బీమా, ఆసరా పింఛన్లు 5వేలు, గ్యాస్ సిలిండర్ 400లకే, అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మీ ద్వారా మహిళకు ప్రతి నెల రూ3వేల భృతి, ఆరోగ్య శ్రీ 15 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం కుందనపల్లి గ్రామానికి చెందిన చాంద్, వంశీ సాయి, బాలకృష్ణ, శ్రావణ్, కార్తీక్, నవీన్‌తోపాటు 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆముల నారాయణ, నాయకులు కౌశిక హరి, అభిషేక్ రావు, గోపు ఐలయ్య, తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, సంపత్, గణేశ్, కోల సంతోష్, శంకర్, తిరుపతి, సర్వర్, ఇమ్రాన్, గణేశ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే అంధకారం గ్యారెంటీ

- యాభై ఏండ్లు పాలించి చేసిందేమీలేదు
- ఇప్పుడు ఒక్క అవకాశం ఇవ్వాలనడం సిగ్గుచేటు
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్
- మల్హర్ మండలంలో ముమ్మర ప్రచారం


మల్హర్ మండలంలో ప్రచారం చేస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మల్హర్, నవంబర్,14: 'ఉమ్మడి రాష్ట్రాన్ని యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదు, ఇప్పుడు మళ్లీ ఒక్క అవకాశం ఇవ్వాలనడం సిగ్గుచేటు' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఫైర్ అయ్యారు. ఆ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్రం అంధకారంలో మునిగిపోవడం గ్యారెంటీ అని నిప్పులు చెరిగారు. మంగళవారం మల్హర్ మండలంలోని ఆన్‌సాన్‌పల్లి, నాచారం, మల్లంపల్లి, రుద్రారం, సుభాష్‌నగర్ , ఎడ్లపల్లి, కొండంపేట, ఇప్పలపల్లి, శాలపల్లి, వల్లెంకుంట గ్రామాల్లో భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేకసార్లు మంథని నియోజకవర్గాన్ని పాలించిన ఓ కుటుంబం అభివృద్ధిని విస్మరించి ఇక్కడి ప్రజలను నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇస్తున్నాడని విమర్శించారు. ఆయన మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్, ఆసరా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ లాంటి స్కీంలను అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని విజ్ఞప్తిచేశారు. తనను గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు కర్రు నాగయ్య, మాదాటి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బందు సమితి మండల కోఆర్డినేటర్ గొనె శ్రీనివాస్‌రావు, సింగిల్ విండో చైర్మన్ చేప్యాల రామారావు, మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్ట పాక శ్రీనివాస్, సర్పంచులు కాసాగాని రామయ్య, పాగాడాల నారాయణ, ధనలక్ష్మి, ఆడ్డూరి కూమారాస్వామి, సిద్ది లింగమూర్తి, శనిగరపు రమేశ్ పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో అట్టహాసంగా రైజింగ్ డే

- గాలిలోకి బెలూన్లు విడుదల • ఉత్సాహంగా మార్నింగ్‌వాక్


గాలిలోకి బెలూన్లు విడుదల చేస్తున్న ఎన్టీపీసీ జీఎంలు, అధికారులు

జ్యోతినగర్. నవంబర్ 14: రామగుండం ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం యాజమాన్యం అట్టహాసంగా ఎన్టీపీసీ 46వ రైజింగ్‌డే వేడుకలు నిర్వహించింది. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించగా ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెన్స్ జీఎం అతుల్ కమలాకర్ దేశాయ్ ముఖ్యఅతిథిగా హజరై జెండా ఊపి ప్రారంభించారు. ఉద్యోగులు, ఉన్నతాధికారులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఏడీఎం బిల్డింగ్ ఆవరణలో జీఎం ఎన్టీపీసీ జెండాను అవిష్కరించి ఉద్యోగులతోకలిసి గీతాన్ని అలపించారు. అనంతరం గాలిలోకి బెలూన్లు విడుదల చేశారు. తదనంతరం కేక్‌కట్ చేశారు. ఇక్కడ జీఎంలు, ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, అధికార, కార్మిక సంఘాల నాయకులు సోమ్లు భూక్యా, బండారి కనకయ్య ఉన్నారు.

# గ్యారెంటీలను నమ్మద్దు..
# కేసీఆర్‌ను మరువద్దు

- చెయ్యికి ఓటేస్తే కష్టాలే • బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రగతి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గూడెం, ఇందుర్తి, బాయమ్మపల్లిలో ప్రచారం


ఓదెల: బాయమ్మపల్లిలో కోలాట నృత్యాలతో మనోహర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

ఓదెల, నవంబర్ 14: 'కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మద్దు.. తొమ్మిదన్నరేండ్లలో మంచి చేసిన గులాబీ పార్టీని మరువద్దు' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. చెయ్యికి ఓటేస్తే కష్టాలు తప్పవని, మళ్లీ పాత రోజులు వస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞతతో ఆలోచించి పనిచేసిన బీఆర్ఎస్ సర్కారును ఆదరించాలని అర్థించారు. మంగళవారం ఓదెల మండలంలోని గూడెం, ఇందుర్తి, బాయమ్మపల్లి గ్రామాల్లో దాసరి ముమ్మర ప్రచారం నిర్వహించారు. బాయమ్మపల్లి హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో మహిళలు కోలాట నృత్యాలు, మంగళహారతులిచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరెంట్, నీళ్లు, విత్తనాలు, ఎరువుల కోసం అరిగోసపడ్డ రోజులను గుర్తుతెచ్చుకోవాలన్నారు. అలాంటి పార్టీకి ఓటేస్తే అరిగోసపడాల్సి వస్తుందన్నారు. ఇందుకు భిన్నంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఫ్రీ కరెంట్ ఇచ్చి రైతాంగానికి అండగా నిలిచారని చెప్పారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందుంచినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి నుంచి తనను గెలిపిస్తే పింఛన్, రైతుబంధు పెరుగుతుందని, రూ. 400కే సిలిండర్ వస్తుందని, మహిళలకు ఠంఛన్‌గా నెల నెలా రూ. 3వేలు అందుతాయని చెప్పారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ గంట రాములు, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, సర్పంచ్‌లు గోవిందుల ఎల్లస్వామి, అంబాల సంధ్యరాణి– శ్రీనివాస్, తెల్సూరి కొముర‌య్య, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు కావటి రాజుయాదవ్, మాజీ ఎంపీపీ గట్టు రమాదేవి–శ్రీనివాస్, నాయకులు ఆకుల మహేందర్, ఆళ్ల రాజిరెడ్డి, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, పరుపాటి మహేందర్‌రెడ్డి, ఉషికమల్ల చంద్రమౌళి, రెడ్డి శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్, కుక్కల రాజు, ఉప్పుల శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, సంపత్, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల మళ్లీ గెలువాలని..

- అమాత్యుడి సొంతూరు కుమ్మరికుంటకు చెందిన బీఆర్ఎస్‌వై నేతల సంకల్పం
- గ్రామం నుంచి ధర్మారం వరకు బైక్‌ర్యాలీ


జూలపల్లి : కుమ్మరికుంటలో బైక్ ర్యాలీ తీస్తున్న గ్రామస్తులు, యువకులు

ధర్మారం/ జూలపల్లి నవంబర్14: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ మళ్లీ గెలువాలని ఆకాంక్షిస్తూ మంత్రి సొంతూరైన కుమ్మరికుంట బీఆర్ఎస్‌వై నేతలు ధర్మారం నుంచి ధర్మపురి నృసింహస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తున్నారు. మంగళవారం ఉదయం 'కొప్పుల' యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొప్పుల శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులు, అభిమానులు కలిసి దాదాపు వంద బైక్‌లు, ఆటోలు, కార్లతో ర్యాలీ తీశారు. ఉద్యమ నేత ఈశ్వర్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇచ్చి భారీ మెజార్టీ కట్టబెట్టాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఈశ్వర్ కారు గుర్తుకు ఓటెయ్యాలని నినాదాలు చేశారు. కుమ్మరికుంట నుంచి కొత్తూరు, కటికెనపల్లి మీదుగా 15 కిలో మీటర్లు ప్రయాణం చేసి మధ్యాహ్నం ధర్మారానికి చేరుకున్నారు. అక్కడి నుంచి దాదాపు 30 కిలో మీటర్లు పాదయాత్రగా తరలి వెళ్లి ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దేవతామూర్తులను దర్శించుకుని కొప్పుల ఈశ్వర్ ఏడోసారి గెలవాలని సామూహికంగా ప్రత్యేక పూజలు చేశారు. నర్సింహస్వామి ఆశీస్సులతో గెలిచి మరింత అభివృద్ధి సాకారం కావాలని వేడుకున్నారు. ఇక్కడ ధర్మారం జడ్పీటీసీ పున్నూరు పద్మజ, సర్పంచ్‌లు జితేందర్‌రావు, మేచినేని సంతోష్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, ఆర్బీఎస్ అధ్యక్షుడు విశారపు వెంకటేశం, జూలపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ తోట ముత్తులింగం, మాజీ సర్పంచ్ గొడిశెల రవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్త శ్రీధర్, నాయకులు కొప్పుల అజిత్, నల్లతీగల సతీశ్, దొంత తేజ, తుమ్మ నాగరాజు, సంది స్వామి, నాయకులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రాచూరి శ్రీధర్, గుర్రం మోహన్‌రెడ్డి, బండవరం సుమన్, ఎండీ అజాం బాబా, బండి సురేశ్ పాల్గొన్నారు.